MOVIE TIME
ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
14.09.2024
శనివారం | మెదక్
www.prajaswaramdaily.com


# లవ్ సితార అంటున్న శోభితా

జీ5 నుంచి రాబోతున్న ఒరిజినల్ ఫిల్మ్ 'లవ్, సితార' సెప్టెంబర్ 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. భావోద్వేగాల కలయికగా ఈ ఫ్యామిలీ డ్రామా తెరకెక్కింది. ఓ కుటుంబంలోని సభ్యుల మధ్య ఉండే వివిధ రకాలైన సమస్యలను, ఎమోషన్స్‌ను చక్కగా ఎలివేట్ చేసే సినిమా ఇదని ట్రైలర్‌ను చూస్తుంటే అర్థమవుతుంది. రోనీ స్క్రూవాలా ఆర్ఎస్‌వీపీ మూవీస్ నిర్మాణంలో వందనా కటారియా దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కింది. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ప్రకృతి అందాలతో ఆకట్టుకునే కేరళ పచ్చటి అందాల నడుమ తెరకెక్కిన కథే లవ్ సితార. తార (శోభితా ధూళిపాళ) ఓ స్వతంత్ర్య భావాలున్న ఇంటీరియర్ డిజైనర్. అంతర్జాతీయంగా మంచి పేరున్న చెఫ్ అర్జున్ (రాజీవ్ సిద్ధార్థ)తో ప్రేమలో పడుతుంది. వారిద్దరూ పెళ్లికి ముందు తార ఇంటికి వెళతారు. అక్కడ పెళ్లి జరగటానికి ముందు కుటుంబాల్లోని విబేదాలు, తెలియకుండా దాగిన నిజాలు బయటపడతాయి. చివరకు ఈ జంట ప్రయాణం ఎటువైపు సాగిందనేదే సినిమా. సోనాలి కులకర్ణి, బి.జయశ్రీ, రోడ్రిగ్స్, సంజయ్ భూటియాని, తమరా డిసౌజా, రిజుల్ రే తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. లవ్, సితార సెప్టెంబర్ 27న జీ5లో ప్రీమియర్‌గా ప్రదర్శితం కానుంది.



# నేను సీరియల్ డేటర్‌ను

శివ మనసులో శృతి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన కోలీవుడ్ భామ రెజీనా కసాండ్రా. ఆ తర్వాత తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. చిరంజీవి నటించిన ఆచార్యలో స్పెషల్ సాంగ్‌లో మెరిసిన ఈ భామ ప్రస్తుతం తెలుగులో ఉత్సవం సినిమాలో నటిస్తుండగా.. విడుదలకు రెడీ అయింది. కాగా, ప్రమోషనల్ ఇంటర్వ్యూలో రెజీనా తన రియల్ లైఫ్ లవ్ స్టోరీల గురించి ఓపెన్ అయింది. చాలా విషయాల్లో ముక్కుసూటిగా వ్యవహరించే రెజీనాను రియల్ లైఫ్‌లో రిలేషన్ షిప్‌ల గురించి అడగా.. తన జీవితంలో చాలా రిలేషన్ షిప్‌లున్నాయని.. తాను ఒక సీరియల్ డేటర్‌ను అంటూ రిప్లై ఇచ్చింది. నా మాజీ బాయ్ ఫ్రెండ్ తల్లిదండ్రులు.. నేను ఏం ఆలోచించకుండా ముక్కు సూటిగా చెప్పే మాటలు విని షాకయ్యారంటూ చెప్పుకొచ్చింది. ఇక సందీప్ కిషన్‌తో రిలేషన్ షిప్ గురించి మాట్లాడుతూ.. తాము టామ్ అండ్ జెర్రీ లాంటివాళ్లం. మంచి స్నేహితులమంటూ చెప్పుకొచ్చింది.



# నా 'ఎక్స్' అకౌంట్ హ్యాక్ అయ్యింది..

కోలీవుడ్ స్టార్ నటి నయనతార తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతా హ్యాక్ అయినట్లు తెలిపింది. తన అకౌంట్ నుంచి వచ్చే సందేశాలకు కానీ, ట్విట్లకు కానీ స్పందించకండి అంటూ నయనతార ఎక్స్ వేదికగా రాసుకొచ్చింది. తన అకౌంట్ హ్యాక్‌పై సైబర్ పోలీసులకు కంప్లయింట్ చేశానని త్వరలోనే మీ ముందుకు వస్తానని వెల్లడించింది. ఈ మధ్య సినీ ప్రముఖుల సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. గత నెల బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైంది. నయనతార సినిమాల విషయానికి వస్తే.. గతేడాది జవాన్, అన్నపూరణి సినిమాలతో మంచి విజయాలను అందుకుంది. ప్రస్తుతం టెస్ట్ సినిమాతో పాటు తని ఒరువన్ పార్ట్ 2, మన్ననగట్టి 1960, డియర్ స్టూడెంట్స్ అనే సినిమాలో నటిస్తుంది.



# సూర్య 'కంగువ' వాయిదా

తమిళ్ స్టార్ హీరో సూర్య చేస్తున్న కంగువ కోసం కేవలం తమిళ్ ఆడియన్స్ మాత్రమే కాదు ఫ్యాన్ ఇండియా వైడ్ ఆడియన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారీ విజువల్స్‌తో కూడిన 'కంగువ' సినిమా మరోసారి వాయిదా పడింది. ఈ చిత్రానికి అసలు విడుదల తేదీ అక్టోబర్ 10. అయితే, రజనీకాంత్ 'వెట్టయన్' ఆ తేదీని లాక్ చేయడంతో "కంగువ" టీమ్ మరో తేదీని ఎంచుకోవలసి వచ్చింది. అనేక సమీకరణాలను బట్టి లెక్కలు వేసుకున్న తర్వాత సినిమాని నవంబర్ 14వ తేదీన రిలీజ్ చేసినందుకు ప్లాన్ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. మొదట్లో, నిర్మాతలు "పుష్ప 2" వాయిదా గురించి ఊహాగానాల కారణంగా డిసెంబర్ లో సినిమా రిలీజ్ చేయొచ్చు అనుకున్నారు.. అయితే కచ్చితంగా పుష్ప డిసెంబర్ 6న రావడం ఖాయమని మేకర్స్ తేల్చి చెప్పడంతో నవంబర్ 14వ తేదీని కొత్త తేదీగా ఎంచుకున్నారు. నిజానికి "కంగువ" వంటి భారీ బడ్జెట్ చిత్రానికి ఇది సరైన తేదీ కాదు. ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో భారతదేశం అంతటా ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుంది. దీంతో ఈ సినిమాకి హిందీ మార్కెట్ కీలకం కానుంది. శివ దర్శకత్వంలో కె.ఇ.జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్న ఈ చిత్రంలో దిశా పటాని హీరోయిన్ గా నటిస్తోంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999